RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 357 పేజీలు - 05 వెల - 04/- బుధవారం 11 సెప్టెంబర్ 2024

# వరద బాధితులకు అండగా





## బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చలు..

-విజయవాడ కలెక్టరేట్ కేంద్రంగా 10 రోజులు నిర్విరామంగా సహాయ, పునరావాస చర్యలు.

-9 రోజుల్లోనే విజయవాడ నగరం సాధారణ స్థితికి చేరేలా కృషి.

-సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలు.. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం, త్రాగునీరు సరఫరా.

-హుద్ హుద్ సమయంలో అనుసరించిన ఉత్తమ విధానాలతో బాధితులకు సత్వర సాయం.

-వరదల్లో మునిగిన వాహనాలు, ఎలక్ట్రానిక్ మరమ్మతుల కోసం అర్బన్ యాప్ కంపెనీ సహకారం.

-వరద నష్టంపై రూ. 6,880 కోట్లతో కేంద్రానికి ప్రాథమిక నివేదిక.

-సీఎం సహాయనిధికి పెద్ద ఎత్తున విరాళాలిచ్చేందుకు ముందుకొచ్చిన దాతలందరికీ ధన్యవాదాలు.

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

వర్షాలు, వరదల నేపథ్యంలో 10 రోజులు పాటు సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేసి, నిర్విరామంగా సహాయక చర్యలు చేపట్టి లక్షలాది మంది ప్రజలను భారీ విపత్తు నుండి కాపాడారు. ఎప్పటికప్పుడు సహాయ, పునరావాస చర్యలపై దిశానిర్దేశం చేశారు.

2లో

## జనాన్ని చంపాలన్నదే జగన్ లక్ష్యం..!

-మంత్రి లోకేశ్



-వరదలకు ప్రభుత్వమే కారణమంటూ వైసీపీ విష ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

-వైసీపీ కుట్రలు బయటపడకుండా ఆ పార్టీ నేతలు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు.

-లక్షలాది మంది జలసమాధి అయ్యేలా సైకో జగన్ పన్నిన కుట్ర బట్టబయలైందన్నారు.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 10: ప్రకాశం బ్యారేజీని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలన్నదే జగన్ లక్ష్యమని మంత్రి లోకేశ్ ధ్వజమెత్తారు. అధికారం అండతో జగన్ ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేశారని గుర్తుచేశారు. 50 మందిని చంపేసి 5 ఊళ్లు నామరూపాలు లేకుండా చేశారని ఆరోపించారు. ఇప్పుడు ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజీని కూల్చేసి విజయవాడతో పాటు లంక గ్రామాలను నామ రూపాల్లేకుండా చేయాలని చూశారన్నారు. లక్షలాది మంది ప్రజలు జల సమాధి అయ్యేలా జగన్ పన్నిన కుట్ర బట్టబయలైందని తెలిపారు.ప్రకాశం బ్యారేజీని కూల్చేయాలనే కుట్ర ప్లాన్ చేసింది జగన్ అయితే దాన్ని అమలు చేసింది వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేష్ అని ఆరోపించారు. వారి కుట్రలు బయటపడకుండా వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ జగన్ ముఠా విష ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.



## ఏచూరి సీతారాం ఆరోగ్యం విషమం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 10:
ఇటీవల ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు కేంద్ర కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఏచూరి ఎయిమ్స్‌లో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్‌కు చికిత్స తీసుకుంటున్నారు. పరిస్థితి విషమంగా ఉండటం తో మల్టీ డిసిప్లీనరీ వైద్యుల బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోందని సీపీఎం కేంద్ర కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది.

## ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి.!

రైతులకు భరోసా కల్పించండి.వైద్య సేవలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి.

కాకినాడ జిల్లా అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 10:
ఏలేరు వరద ముంపు ప్రభావితమైన 21 మండలాల్లోని 152 గ్రామాల్లో సహాయక చర్యలను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. వరద ఉధృతిపై మంగళవారం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో చర్చించారు. గొల్లప్రోలు ప్రాంతంలోని ముంపు, వరదలో చిక్కుకున్న రాజుపాలెం, కోలంక, సోమవరం, ఎస్.తిమ్మాపురం, వీరవరం, కృష్ణవరం, రామకృష్ణాపురం గ్రామాల్లోని పరిస్థితిపై పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. మాధవపురం, నవఖండ్రవాడల్లోని ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు సహాయక కేంద్రాలకు తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## సజ్జల అవుట్

వైసిపికి కొత్త సలహాదారు.!



2లో

## గుంటూరు జైలుకు వెళ్ళనున్న జగన్.!



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి సెప్టెంబర్ 10: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో అరెస్టయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, లోక్‌సభ మాజీ సభ్యుడు నందిగం సురేష్‌ను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు గుంటూరు సబ్ జైలుకు వెళ్లనున్నారు. నందిగం సురేష్‌ను కలుసుకోనున్నారు.మూడు సంవత్సరాల కిందట అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి తీవ్ర పదజాలంతో దూషించిన విషయం తెలిసిందే. నందిగం సురేష్ సహా కొందరు వైఎస్ఆర్సీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అప్పట్లో వారిపై కేసులు నమోదయ్యాయి. మిగతాది 2లో...

## రాజధాని అమరావతిలో మరో ముందడుగు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 10:
రాజధాని పరిధిలో నివాస సముదాయాల ప్రాజెక్టు హ్యాపీనెస్ట్ చేపట్టేందుకు అనుమతి లభించింది. 930 కోట్ల రూపాయలతో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు సవరించిన అంచనాలకు రాష్ట్ర ప్రభుత్వం పాలనామోదం ఇచ్చింది. మరోవైపు సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు అదనపు వ్యయానికి ఇప్పటికే ఆమోదం తెలిపారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది.మరోవైపు అమరావతిలో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును మళ్లీ చేపట్టాలని ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగినప్పటికీ.. ఆ భారాన్ని కొనుగోలుదారులపై మోపరాదని స్పష్టం చేశారు. అదనపు భారాన్ని సీఆర్డీఏనే



భరించాలని 2018లో ఫ్లాట్ల బుకింగ్ సందర్భంగా ఏవైతే ధరలు ఖరారు చేశారో వాటికే కొనుగోలుదారులకు అందించాలని ఇటీవల జరిగిన సీఆర్‌డీఏ 37వ అథారిటీ సమావేశంలో చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మిగతాది 2లో...

## హజ్ యాత్ర -2025 కు దరఖాస్తు గడువు పెంపు.

-ఈ నెల 23వ తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తు పొడిగింపు.

-ఏపీ మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎండి ఫరూక్.



4లో

# వరద బాధితుల కోసం ప్రత్యేక సహాయం అందించండి.!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ సెప్టెంబర్ 10:
విజయవాడ సహా... రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వరదల వల్ల సంభవించిన నష్టం పై కేంద్ర మంత్రికి వివరాలు అందించిన కేశవ్,సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక నివేదిక కాపీని నిర్మలా సీతారామన్ కి అందించిన కేశవ్.కేంద్ర మంత్రి తో భేటీకి ముందు... కేశవ్, రాష్ట్ర అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన చంద్రబాబునిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్ళాల్సిన అంశాలపై మార్గనిర్దేశం చేసిన చంద్రబాబు

ప్రస్తుతం సంభవించిన వరదలు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ప్రభావం చూపినట్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన కేశవ్.పట్టణ ప్రాంతాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉందని, చిన్న మధ్యతరగతి ప్రజానీకం పై తీవ్ర ప్రభావం చూపినట్లు నిర్మలా సీతారామన్ కి



వివరించిన కేశవ్.చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, వృత్తి పరమైన వ్యాపారులు దెబ్బతిన్నాయని చెప్పిన కేశవ్.సీఎం ఈ రోజు రాష్ట్రంలోని బ్యాంకర్లతో భేటీ అయ్యారని, వరదల ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు, వారికి చేయూత ఇచ్చేందుకు సహకారాన్ని ఇవ్వాలని కోరినట్లు చెప్పిన కేశవ్,ఆంధ్రప్రదేశ్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు వాయిదా వేయాలని, వడ్డీలు తగ్గించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని సీఎం తరపున కోరిన కేశవ్,ఇలాంటి వారిని ఆదుకోవడానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో చంద్రబాబు చెప్పిన విషయాలను నిర్మలా సీతారామన్ కు వివరించిన కేశవ్,చంద్రబాబు చెప్పిన విషయాలు, రాష్ట్ర ప్రభుత్వ నివేదికపై కేంద్ర ఆర్థిక మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించిన రాష్ట్ర మంత్రి,తుది నివేదిక కూడా త్వరగా ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలని కేశవ్ కు చెప్పిన నిర్మలా సీతారామన్

ప్రస్తుతం ఒక కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోందని, అవసరాన్ని బట్టి మరో బృందం కూడా రాష్ట్రానికి వస్తుందని కేశవ్ కి చెప్పిన నిర్మలా సీతారామన్.

# వరద బాధితులకు అండగా .!

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 10:
భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో 10 రోజులు పాటు సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేసి, నిర్విరామంగా సహాయక చర్యలు చేపట్టి లక్షలాది మంది ప్రజలను భారీ విపత్తు నుండి కాపాడారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో 37 సెం.మీల అసాధారణ వర్షపాతం నమోదైన నేపథ్యంలో ఓర్వకల్లులో పెన్షన్ల పంపిణీ పర్యటన రద్దు చేసుకొని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంగా మార్చుకొని 24/7 మంత్రులు, సిఎస్, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా శాఖల అధికారులతో సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు సహాయ, పునరావాస చర్యలపై దిశానిర్దేశం చేశారు.

చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ప్రకాశం బ్యారేజ్ కు 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడం, బుడమేరుకు గండ్లు పడి విజయవాడ నగరంలోని 32 వార్డుల్లో పలు కాలనీలు నీట మునగడం బాధ కలిగించే విషయమే. కానీ సంక్షోభాన్ని సవాలుగా తీసుకొని సీఎం సమస్యకు పరిష్కారం చూపారు.. 9 రోజుల్లోనే విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకురావడంలో సఫలీకృతమయ్యారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం 32 డివిజన్లకు 32 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు, 179 సచివాలయాలకు 179 మంది ఇన్‌ఛార్జ్‌లను నియమించి బాధితులకు అండగా నిలిచారు.

74 ఏళ్ల వయసును లెక్క చేయకుండా స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్లు, జేసీబీల్లోనూ, కాలినడకన బురదలో పర్యటించి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందన్న సంకేతం పంపించారు. 2014లో విశాఖపట్నంలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో అనుసరించిన ఉత్తమ విధానాలను అవలంభించి ఎప్పటికప్పుడు బాధిత ప్రజలతో స్వయంగా సమస్యలు తెలుసుకొని ఆ దిశగా పరిష్కారం చూపి బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపారు.10 రోజుల పాటు నిరంతరాయంగా వరద ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలందరికీ అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, వాటర్ బాటిళ్లు, పాల ప్యాకెట్లు, బిస్కట్ ప్యాకెట్లు వంటివి మూడు పూటల పంపిణీ చేశారు. 30 ఆగస్టున ప్రారంభమైన భారీ వర్షాలు, వరదలపై వెంటనే అప్రమత్తమైన సీఎం రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని పూర్తి సన్నద్ధం చేసి ప్రజలకు తగు సూచనలు చేస్తూ, అవసరమైన సహాయక చర్యలను చేపట్టి ప్రజలకు భరోసా కల్పించారు. పొంగే నదులు, వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా కాపాడారు. భారీ వర్షాలు పడే ప్రాంతాలకు విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా ప్రజల ఫోన్ లకు మెసేజ్ అలెర్ట్ పంపించి అప్రమత్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన తక్షణ ముందస్తు చర్యలవల్ల ఆస్తి, ప్రాణ నష్టాన్ని కనిష్టస్థాయికి నివారించగలిగారు. దురదృష్టవశాత్తు 31 మంది చనిపోయినప్పటికీ ఆయా కుటుంబాలకు త్వరితగతిన రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించి అండగా నిలిచారు. సహాయ పునరావాస చర్యల నిమిత్తం జిల్లాకు రూ.3 కోట్లు విడుదలకు చేపట్టిన చర్యలు సత్ఫలితాన్ని ఇచ్చాయి.

గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లోని కొల్లేరు వరకు సీఎం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే నిర్వహించారు. బుడమేరు, కొల్లేరు, ప్రకాశం బ్యారేజ్ దిగువ ప్రాంతాల్లో కృష్ణా నదీ లంక గ్రామాలను ఏరియల్ సర్వే చేసి సమస్య పునరావృతం కాకుండా వరద సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద 15 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా బ్యారేజ్ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పడం శుభ పరిణామం.

ప్రధాని నరేంద్ర మోదీతో హామీ ద్వారా రాష్ట్రానికి



సాయం అందుతుందన్న భరోసాను బాధితుల్లో కల్పించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో మాట్లాడి పదుల సంఖ్యలో పవర్ బోట్లు, డ్రోన్లు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ సిబ్బందిని రప్పించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి కూడా అగ్నిమాపక వాహనాలను రప్పించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలు చేపట్టి బాధితుల పక్షాన నిలిచారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా వరద ప్రాంతాలను సందర్శించి ముఖ్యమంత్రి నేతృత్వంలో అధికార యంత్రాంగం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర బృందం కూడా ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద వల్ల జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించింది. ఈ నేపథ్యంలో వరద నష్టంపై కేంద్రానికి రూ. 6,880 కోట్లతో ప్రాథమిక నివేదిక పంపించింది రాష్ట్ర ప్రభుత్వం. వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా బాధిత ప్రజలకు ఆహార పొట్లాలు, బిస్కట్లు, వాటర్ బాటిళ్లు, పాలు, మెడికల్ కిట్లు తదితర వస్తువులను సీఎం సరఫరా చేయించారు.. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో చక్కెర, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు అందించాలని ఆదేశాలు జారీ చేసి ఉపశమన చర్యలు చేపట్టారు. కూరగాయల ధరల పెరుగుదల నియంత్రణకు చర్యలు తీసుకొని రూ.2, రూ.5, రూ. 10 కే బాధితులకు కూరగాయలు అందించారు. వరదల సమయంలో ప్రజలు ఏం చేయాలి, ఏం చేయకూడదన్న అంశాలపై అవగాహన కల్పించేలా 5 లక్షల కరపత్రాల పంపిణీ చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.ఫుడ్ స్టాక్ పాయింట్ గా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను వేదికగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి కలెక్టర్లు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు సమకూర్చిన ఆహారం, ఇతర వస్తువులను చిట్ట చివరి ప్రాంతంలోని చివరి వ్యక్తి వరకు సాయం అందించేందుకు పటిష్ట చర్యలు చేపట్టారు.

వరదలు, భారీ వర్షాల వల్ల గృహాల్లో దెబ్బతిన్న వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులను, ఇతర గృహోపకరణాలను మరమ్మత్తు చేసేందుకు అర్బన్ యాప్ కంపెనీ సహాయంతో చర్యలు ప్రారంభించింది. సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకొని గిగ్ ఎకానమీ మరియు గ్రామస్థాయి టెక్నాలజీ బృందంతో కొత్తగా డిజిటల్ ఎంపవర్ మెంట్ సాధించాలని సీఎం వినూత్నంగా ఆలోచించి విజయవాడలో శ్రీకారం చుట్టాలని భావించారు. డ్రోన్ల సాయంతో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నష్టం వివరాలను అంచనా వేయడం, నిఘా ఉంచడం, ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో గుర్తించి పూడ్చడం, బాధితులకు ఆహారం సరఫరా చేయడం, ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టడం, నష్టపోయిన వివరాలకు సంబంధించిన ఫోటోతో కూడిన ఆధారాలు బీమా సంస్థకు అందించేందుకు డ్రోన్లు వినియోగించారు. 40 కిలోల బరువును మోయగల డ్రోన్ లను తీసుకువచ్చి నిత్యావసర సరుకులు సైతం పంపిణీ చేయడం విశేషం.

ఇతర జిల్లాల నుండి వచ్చే ఫుడ్ స్టాక్ ను ఎక్కడ స్వీకరించాలి? ఎక్కడెక్కడికి పంపించాలి? ఏ ఏ ప్రాంతాల్లో వాటి అవసరం ఉంది? ఇంటింటికి ఎలా పంపించాలి వంటి అంశాలన్నీ రియల్ టైమ్ లో ఆన్‌లైన్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ బాధిత ప్రజలకు అందించారు. ఐవీఆర్ఎస్ ద్వారా బాధితులకు అందుతున్న సహాయక చర్యలపై ప్రతిరోజూ ప్రజాభిప్రాయం స్వీకరించి సంతృప్తి స్థాయిని తెలుసుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రత్యేక యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చి నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షించారు.

వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితుల్లో సాయం చేసేందుకు బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించి దెబ్బతిన్న వాహనాలకు త్వరితగతిన బీమా ఇవ్వాలని కోరారు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువులపై ఈఎంఐ విషయంలో బ్యాంకర్ల నుంచి ఒత్తిడి చేయకుండా ఆపగలిగారు. బీమా కంపెనీలు 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చేసేలా సూచించారు. బుడమేరు వరద కారణంగా వేలాది ఇళ్లు, నీట మునిగిన వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు కోల్పోయిన వారికి భరోసా కల్పించారు.

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై రాజ్ భవన్ కు వెళ్లి రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను కలిసి వరద పరిస్థితిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షించడాన్ని గవర్నర్ సైతం మెచ్చుకోవడం విశేషం. భారీ వర్షాలు, బుడమేరు గండ్లను విజయవంతంగా పూడ్చి బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సీఎం చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ చర్యలను చెన్నై, సికింద్రాబాద్ నుండి వచ్చిన ఆర్మీ ఇంజనీరింగ్ విభాగం సైతం ప్రశంసించేలా శ్రమించారు. ప్రకాశం బ్యారేజీని అనుమానాస్పదంగా 5 పడవలు వెళ్లి బలంగా ఢీకొట్టడంతో కౌంటర్ వెయిట్లు విరిగాయి. అప్రమత్తమైన ప్రభుత్వం జలవనరుల శాఖ నిపుణుడు కన్నయ్యనాయుడును రప్పించి 15 రోజుల్లో పూర్తవుతుందనుకున్న కౌంటర్ వెయిట్లు ఏర్పాటు ప్రక్రియను కేవలం వారం లోపే చేపట్టి విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా బోటు ఘటనను సీరియస్ గా తీసుకుని దర్యాప్తుకు ఆదేశించి అనుమానితులను అరెస్ట్ చేసింది. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదాకు ఆదేశించారు. అదే విధంగా నష్టపోయిన ప్రతి ఇంటికి నష్టపరిహారం అందించేలా ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభించి ప్రజలను ఆదుకునేందుకు సీఎం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటునిస్తూ వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలతో సహా ఎన్ ఆర్ఐలు, రాజకీయ, వాణిజ్య, వ్యాపార, స్వచ్ఛంధ సంస్థలు, సినీ ప్రముఖులు, పలు కంపెనీలు, ఉద్యోగ సంఘాలు, మీడియా సంస్థలు, జర్నలిస్టు సంఘాలు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు, ఇతర దాతలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున దాతలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. వరద సహాయక చర్యల్లో పాలుపంచుకున్న రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు రాష్ట్ర అధికార యంత్రాంగానికి, కేంద్ర సిబ్బంది, ఆర్మీకి, రాష్ట్ర ప్రజలకు, మీడియా సిబ్బందికి మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి.!

(మొదటి పేజి తరువాయి)

పంచాయతీరాజ్, ఆర్. అండ్ బి. శాఖల పరిధిలో దెబ్బ తిన్న రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సేవల సిబ్బందిని అప్రమత్తంగా ఉంచడంతోపాటు, తగినన్ని ఔషధాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాణ నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటలు మునిగిన రైతులకు అధికారులు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పాలని, ముంపు తగ్గాక నష్టం వివరాల నమోదును వేగంగా చేయాలని స్పష్టం చేశారు. పశు సంపదకు నష్టం కలగకుండా చూడాలన్నారు.

వరద తీవ్రతకుపడ్డ గండ్లు, ఫలితంగా పంట పొలాల మునకపై అధికారులు వివరాలు అందించారు. అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యలను తెలిపారు. ప్రాథమికంగా ఉన్న అంచనా మేరకు 5485 హెక్టార్లలో వరి, 90.4 హెక్టార్లలో పత్తి పంటలు నీట మునిగాయని వివరించారు. ఇప్పటి వరకూ 2 వేల మందిని ముంపు ప్రాంతాల నుంచి సహాయక శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. అవసరమైన ఆహారం, తాగునీరు, మందులు అందించే ఏర్పాట్లు చేశామని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు సోమవారం రాత్రి నుంచి ప్రతి గంటకు ఒకసారి వరద ఉధృతిపై సమాచారం తీసుకొంటూ పర్యవేక్షణ చేస్తున్నారు

# రాజధాని అమరావతిలో మరో ముందడుగు.!

(మొదటి పేజి తరువాయి)

మరోవైపు 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేసేందుకు సీఆర్డీఏను ఏర్పాటు చేసింది. ఈ సీఆర్‌డీఏ 1200 ఫ్లాట్లతో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి తలపెట్టింది. అప్పట్లో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని 714 కోట్ల రూపాయలుగా నిర్ణయించారు. అనంతరం ఫ్లాట్ల కోసం బుకింగ్ ప్రారంభించగా.. కొన్ని గంటల్లోనే మొత్తం బుక్ అయ్యాయి.అయితే 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఇక మూడు రాజధానులను నిర్మిస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం అమరావతిలో నిర్మాణాలను పట్టించుకోలేదు. దీంతో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు ఆగిపోయింది. అయితే 2024 ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఐదేళ్ల ఆలస్యం కారణంగా ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.930 కోట్లకు పెరుగుతుందని అయినా పెరిగే భారాన్ని సీఆర్డీఏనే భరించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అదనపు వ్యయాన్ని భరించేందుకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం కూడా తెలిపారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పాలనామోదం తెలిపింది.మరోవైపు ప్రభుత్వ నిర్ణయంతో ఫ్లాట్ల ధర పెంచకుండా, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును పూర్తిచేయాలంటే సీఆర్డీఏకి రూ.216 కోట్లు నష్టం వస్తుందని అధికారుల అంచనా.



# సజ్జల అవుట్

## వైసిపికి కొత్త సలహాదారు.!

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి సెప్టెంబర్ 10 : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొత్త సలహాదారు నియమితులయ్యారు. పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం జగన్ మోహన్ రెడ్డి ఈ నిర్ణయం .మొన్నటి వరకు సలహాదారుగా సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు. ఇప్పుడు ఆయన్ను పక్కన పెట్టి సలహాదారు బాధ్యతలను ఆళ్ల మోహన్ సాయిదత్‌కు అప్పగించారు. సాధారణంగా అయితే పార్టీని స్థాపించక ముందు కానీ స్థాపించిన కొత్తలో కానీ తొలిసారి ఎన్నికల బరిలో దిగుతున్న సమయంలోనో పార్టీకి అవసరమైన సలహాదారులను నియమించుకుంటూ ఉంటారు. ఇది రాజకీయాల్లో ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తోంది.కానీ వరుసగా ఉప ఎన్నికల్లో పోటీ చేయడంతో పాటు.. రెండుసార్లు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయాక సలహాదారును నియమించుకోవడం చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్నప్పుడు వందలాది మంది సలహాదారులుగా నియమించారు జగన్. కానీ వారి నుంచి ఏనాడూ ఒక్క నిర్మాణాత్మకమైన సలహాను కూడా ఆయన తీసుకోలేదు. ఎవరైనా సలహాలు ఇచ్చినా వారిని తప్పించేవారు. మరి ఇప్పుడు ఈ సాయిదత్ అనే వ్యక్తి సలహాలైనా తీసుకుంటారో లేదో అనే చర్చ పార్టీ నేతల్లో జరుగుతోంది.

# గుంటూరు జైలుకు వెళ్ళనున్న జగన్.!

(మొదటి పేజి తరువాయి)

ముందస్తు బెయిల్ కోసం వాళ్లు దాఖలు చేసుకున్న పిటిషన్‌ను ఇటీవలే ఏపీ హైకోర్టు కొట్టివేసింది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఇంటి మీద దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్, లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, నందిగం సురేష్, దేవినేని అవినాష్ సహా ఇతర నాయకుల పిటిషన్లను తిరస్కరించింది.ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు తిరస్కరించిన వెంటనే నందిగం సురేష్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన సెల్ ఫోన్ సిగ్నళ్ల ఆధారంగా హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడి నుంచి మరోచోటికి వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తున్నారంటూ పక్కా సమాచారం అందడంతో హైదరాబాద్ వెళ్లి ఆయనను అరెస్ట్ చేశారు. గుంటూరు జైలుకు తరలించారు.దీన్ని బూటకపు కేసుగా విమర్శిస్తోంది వైఎస్ఆర్సీపీ. మూడేళ్ల కిందట ఈ ఘటన జరిగినా ఉద్దేశపూరకంగా కొంతమందిని సాక్షులుగా సృష్టించారని, వారివద్ద తప్పుడు స్టేట్‌మెంట్లు తీసుకుని నందిగం సురేష్‌తో పాటు, మరికొందరు తమ పార్టీ నాయకులపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ ఆరోపిస్తోంది.

# వరద పై టిడిపి వైసిపి బురద రాజకీయం చేస్తున్నాయి.!

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 10: విజయవాడలోని పాత రాజరాజేశ్వరి పేటలో వరద బాధితులను పరామర్శించడం జరిగింది. బుడమేరు వరదపై టీడీపీ-వైసీపీ బురద రాజకీయాలు చేస్తున్నాయి. వైఎస్ఆర్ మరణం తర్వాత బుడమేరును పట్టించుకున్న వాళ్ళు లేరు. బుడమేరు వరదకు చంద్రబాబు, జగన్ ఇద్దరు కారణమే. వరదల్లో ఇప్పటివరకు 50 మంది చనిపోయారు. దాదాపు 7లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వరదలకు రూ.6800 కోట్లు నష్టం జరిగిందని సీఎం చంద్రబాబు చెప్పారు. అయినా కేంద్రం ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆంధ్ర మీద కేంద్రానికి ఎందుకు సవతి తల్లి ప్రేమ..? ఆంధ్ర ఎంపీలతో అధికారం అనుభవిస్తున్న మోదీ ఇంతా నష్టం జరిగితే కనీసం రాలేదు. ఇక ఏటా విజయవాడ డివిజన్ నుంచి రూ.6వేల కోట్ల ఆదాయం వస్తుంది. రైల్ నీరు ప్లాంట్ విశాఖలోనే ఉంది. కానీ రైల్వే శాఖ ఒక బాటిల్ కూడా సాయం చేయలేదు. మంచినీళ్ళు ఇవ్వమని నేను స్వయంగా కేంద్ర రైల్వేశాఖ మంత్రికి లేఖ రాశా. అయినా కనీస స్పందన లేదు. వరద వల్ల నష్టపోయిన ప్రతి ఇంటికి కనీసం లక్ష రూపాయల సహాయం చేయాలి. చంద్రబాబు గారు చిన్న పిల్లల దగ్గర డబ్బులు తీసుకోవడం విడ్డూరం. పిల్లల దగ్గర నుంచి డబ్బులు తీసుకోవడం మాని కేంద్రం నుంచి రూ.10 వేల కోట్లు సహాయం తీసుకురండి అని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 11 సెప్టెంబర్ 2024

# నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం.

**-కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.**

**-గతంలో ఒక లెక్కా, ఇప్పుడు నుంచి మరో లెక్క అధికారులకు హెచ్చరిక.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 10: కొందరు అధికారులు గత ప్రభుత్వ మైకంలోనే ఉన్నారనీ, వాటినుండి బయటపడాలని, గతం ఒక లెక్కా, ఇప్పటి నుంచి మరో లెక్క అని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులందరం నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ ( దిశా కమిటీ ) చైర్ పర్సన్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.
మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటనరీ హాల్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ ( దిశా కమిటీ ) సమావేశం జరిగింది. దిశా కమిటీ కన్వీనర్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భారత ప్రభుత్వ గ్రామీనాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు నంద్యాల జిల్లాలో సక్రమంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా సంబంధిత అధికారులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు, జరుగుతున్న పనుల పురోగతి, ఎక్కడైనా ఆలస్యంకు గల కారణాలు ఎంపీ శబరికి నివేదిక రూపంలో అందజేసి కేంద్రం ద్వారా పెండింగ్ నిధులు రాబట్టేందుకు, కొత్త పథకాల మంజూరుకు సంహకరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని పలువురు ఎంపీపీలు ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి దృష్టికి తెచ్చారు. వీటిని పరిష్కరించి, అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూస్తామన్నారు. జిల్లా కేంద్రం నంద్యాలలోనే కేంద్రీయ విద్యాలయం, నవోదయ స్కూల్ మంజూరుకు కృషి చేస్తానని ఎంపీ శబరి చెప్పారు. గత వైసీపీ పాలనలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఒక విద్యాశాఖ నుంచే పనులు సకాలంలో పూర్తి చేయనందున 700 కోట్ల రూపాయలు వెనక్కు వెళ్ళాయని, ఆ తప్పు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖలు సకాలంలో పనులు పూర్తి చేసి ఎక్కువ నిధులు రాబట్టేందుకు అధికారులు పనిచేయాలని ఎంపీ శబరి కోరారు.
53 శాఖల అధికారుల నివేదికలపై దిశా కమిటీ సమావేశంలో శాఖల వారిగా సమీక్షించారు. గత తప్పిదాలు మళ్ళీ జరుగకుండా చూడాలనీ, సమన్వయంతో జిల్లా ప్రగతికి కృషి చేద్దాం అన్నారు. ఈ దిశా సమావేశంలో కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి. జిల్లా పరిషత్ సి ఈ ఓ నాసరారెడ్డి, డిప్యూటీ సి ఈ ఓ వెంకట సుబ్బారెడ్డి, అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.35,20,లక్షలు.

**-ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి.**





ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 10: మహానంది దేవస్థానంలో కానుకల హుండీ లెక్కింపు ద్వారా రూ.35,20,076 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. మంగళవారంప్రధాన ఆలయాల్లో భక్తులు 49 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపు నిర్వహించగా మహానంది దేవస్థానానికి రూ. 35,20,076 లక్షలు వచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ.34,11,230 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.92,438 వేలు గోసంరక్షణ ద్వారా రూ.16,408 వేలు,వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఎస్ శశి కుమార్, ఆలయ ఏఈవోలు ఓ వెంకటేశ్వరుడు,మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరినాథ్, శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, భ్రమరాంబిక సేవా సమితి సేవకులు, తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు,బాలాజీ సేవా సమితి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-డాక్టర్ వెంకట్ రెడ్డి**



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 10: ప్రస్తుతం వర్షాకాలం,వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతం వాతావరణంలో మార్పుల ఫలితంగా, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.తినే ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన, నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆ నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది, ఉష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పీహెచ్ సీలో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు కబడిన వెంటనే డాక్టరును సంప్రదించి తగు వైద్యం పొందాలని ప్రజలను కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ఇంటింటికి తిరిగి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంపై అవగాహన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## శాస్త్రవేత్తలను, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్10: డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 న రసాయన శాస్త్రవేత్త చర్మ పరిశోధనలలో విశేష కృషి చేసిన శ్రీ యలవర్తి నాయుడమ్మ జయంతి సందర్బంగా మరియు స్వాతంత్ర్య సమరయోధులు దండు నారాయణరాజు వర్థంతి సందర్బంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు.వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
1) డాక్టర్ శ్రీ యలవర్తి నాయుడమ్మ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రసాయన శాస్త్రవేత్త. చర్మ పరిశోధనలలో విశేష కృషి చేసిన మేధావి. గుంటూరు జిల్లా యలవర్రు గ్రామములో ఒక వ్యవసాయ కుటుంబములో సెప్టెంబరు 10, 1922 జన్మించాడు. కాశీ హిందూ విశ్వవిద్యాలయములో రసాయన టెక్నాలజిలో ఉన్నత విద్యనభ్యసించి మద్రాసు చర్మ టెక్నాలజీ సంస్థలో అంచలంచలుగా ఎదిగి డైరెక్టరు అయ్యాడు. తన ఆధ్వర్యములో చర్మపరిశోధనా సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళాడు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశిష్టమ్మైన సేవలు అందించిన ప్రముఖ శాస్త్రవేత్తలకు నాయుడమ్మ అవార్డును ప్రదానం చేస్తారు. భారత ప్రభుత్వము నుండి పద్మశ్రీ పురస్కారము పొందాడు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ శాస్త్ర సంస్థలలో సభ్యులుగా ఉన్నాడు.అమెరికాలోని చర్మ పరిశుభ్రం చేసే పరిశ్రమలో అఖండ పరిశోధనలు చేసి, అద్భుత విజయాలను సాధించారు. నాయుడమ్మ ఖనిజాలు, మొక్కలు, ఆల్డిహైడ్స్ మొదలైన వాటి కలయిక నిర్మాణ శైలి రంగాలలో కూడా విశేష పరిశోధనలు చేశారు. ఈయన పరిశోధనా కృషి ఫలితంగా మన దేశపు చర్మ తయారీ వస్తువులు అనేక వాటికి విదేశాలలో విశేషమైన ఆదరణ, గిరాకీ ఏర్పడ్డాయి.ఐరాస సలహాదారుగా పలు ఆఫ్రికా దేశాలలో తోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడిన నాయుడమ్మ శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకుని దేశానికి, మరీ ముఖ్యంగా తెలుగు జాతికీ ఎనలేని ఖ్యాతిని తెచ్చిన మహనీయులు శ్రీ యలవర్తి నాయుడమ్మ గారు- జూన్ 23, 1985 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.
2) శ్రీ దండు నారాయణరాజు భీమవరం తాలూకా నేలపోగుల గ్రామంలో భగవాన్ రాజు, వెంకాయమ్మ దంపతులకు అక్టోబరు 15, 1889 న జన్మించారు. ఈయన నర్సాపురం తాలూకా పోడూరులో ప్రాథమిక విద్యను, తణుకు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి, విద్యారంగంలోను, క్రీడారంగంలోను ప్రతిభతో 1907 సంవత్సరంలో మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణులైయ్యారు. మద్రాసు ప్రెసిడెంషీ కళాశాలలో బి.ఎ పట్టా పొందారు.దండు నారాయణరాజు 1921లో న్యాయవాద వృత్తిని పరిత్యజించి మహాత్మాగాంధీ సహాయనిరాకరణ ఉద్యమంలో చేరారు. శ్రీ అల్లూరి సీతారామరాజు విప్లవం సందర్భంలో ప్రభుత్వంవారు నారాయణరాజుని కాకినాడలో అరెస్టు చేసి 17 రోజులు జైలులో ఉంచి తుదకు నిర్దోషి అని తెలుసుకొని విడుదల చేశారు. 1927 లో మద్రాసు శాసన సభకు పోటీ చేసి గెలిచారు. 1930 లో మహాత్మాగాంధీ గారి ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో పశ్చిమ గోదావరి జిల్లాకు నాయకుడై తన సహచరులతో ఏలూరు నుండి సముద్రతీరమున తూర్పుతాళ్ళు గ్రామం వరకూ నడచి ఉప్పుసత్యాగ్రహం చేశారు. అప్పుడే ఈయనకు సర్దార్ అను బిరుదు వచ్చింది. ఈ సందర్భంలో ప్రభుత్వం వీరిని ఒక సంవత్సరం పాటూ నిర్బంధంలో ఉంచింది. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈయన ఖద్దరు వ్యాప్తికై విశేష ప్రచారం చేశారు. ఖద్దరు బోర్డుకు 1923 నుండి 1926 వరకూ అధ్యక్షులుగా వ్యవహరించారు. హరిజన, రైతు ఉద్యమాల్లో పాల్గొని వారి అభ్యుదయానికై పాటుపడ్డారు. సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్న వీరు తంజావూరు జైలులో సెప్టెంబర్ 10 -1944 న స్వర్గస్తులైయ్యారు. ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## ఈ పంట నమోదు ఈకేవైసి ని పర్యవేక్షించిన వ్యవసాయ అధికారులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 10:** నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు, నంద్యాల డి. రాజ శేఖర్, నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు పాండురంగాపురం మరియు కానాల రైతు సేవా కేంద్రాలని సందర్శించి ఇ-పంట నమోదు ఇ-కే.వై.సి కార్యక్రమాలను పర్యవేక్షించటం జరిగినది. కార్యక్రమములో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి రైతు యొక్క పొలమును ఇ-పంట లో నమోదు చేయాలని 100 శాతము ఇ-కే.వై.సి. చేయించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించడం జరిగినది. అలాగే ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని పంట నమోదు చేపించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అయిన పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, మద్దతు ధర పై పంటల కొనుగోలు మరియు ఇతర పథకాలు అందుతాయని రైతులకు తెలియజేసారు. నంద్యాల మండలంలో ప్రతి గ్రామములో 100 శాతం పంట నమోదు, ఇ-కే.వై.సి. 3 రోజులలో పూర్తి చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు వి ఏ ఏ లు మరియు పాండురంగాపురం మరియు కానాల రైతులు పాల్గొన్నారు.

# ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆస్పరి లో పంటల పరిశీలన



ఆంధ్ర ప్రగతి అస్పరి సెప్టెంబర్ 10: ఆస్పరి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అధిక వర్షాలు వలన నష్టపోయిన రైతులకు నష్టపరారం ఇవ్వాలని పంటల పరిశీలన బృందం పంట పొలాల్లో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమం సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కే రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 20 రోజులుగా కురిసిన వర్షాలకు కర్నూలు జిల్లాలోని రైతులు వేసిన ప్రధాన పంటలు పత్తి, వేరుశనగ,ఆముదము, పచ్చిమిర్చి సజ్జ, ప్రధాన పంటలు అన్నీ కూడా నీట మునిగి తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు ఎకరానికి 30,000 నుంచి 40 వేల వరకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని అధిక వర్షాల కారణంగా వాగులు వంకలు చెరువులు నీళ్లు ఎక్కువ పారే పంట పొలాల్లోకి వెళ్లడం జరిగిందని పంట పొలాలన్నీ కూడా నీటి మునిగి తీవ్రంగా దెబ్బతిన్నాయని అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000 రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని తక్షణమే జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ వారు క్షేత్రస్థాయిలో పంట పొలాల్లో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం పరిహారం అంచనా వేసి రైతులకు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. %ూ% ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పంప్ అన్న గౌడ్ నాగేంద్రయ్య కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య గారు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బడే సాబు రంగన్న సిపిఐ మండల సహకార దర్శి కృష్ణమూర్తి రైతు సంఘం సీనియర్ నాయకులు కే ఉరుకుందప్ప లక్ష్మన్న ఆంజనేయ రామాంజిని చంద్ర హనుమంతు లోకప్ప గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యావత్ సమాజానికి సీతారాములే ఆదర్శం

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**

**-వీరలదిన్నెలో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు.**



**ఆంధ్ర ప్రగతి కౌతాళం సెప్టెంబర్ 10:** యావత్ సమాజానికి సీతారాములే ఆదర్శంమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. కౌతాలం మండలం, వీరలదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్బంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం గీతాశ్రమం నిర్వాహకులు జయదేవానంద స్వామీజీ రామాయణంలోని ఆదర్శాలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి.మమత, డి.ఎల్.రమేశ్ గౌడ్, ఎల్. రవిచంద్ర గౌడ్, ఉప సర్పంచ్ ఎస్. హనుమంతు, దశరథ రెడ్డి, అర్చకులు కృష్ణ స్వామి, ఓంకార రెడ్డి, ఉసేని, ప్రహ్లాదరెడ్డి, రాఘవ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాంతారెడ్డి, నర్సన్న, నరసింహా స్వామి, లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులను సద్వినియోగం చేసుకోవాలి

**-నంద్యాల జిల్లాను రోల్ మోడల్ కు తీసుకురావాలి.**
**-నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 10:
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీపీలు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 25 శాఖలకు సంబంధించి 43 సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా వందల కోట్లు వెనక్కి వెళ్ళిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయిని సక్రమంగా సద్వినియోగం చేసుకొని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అందరం కలిసికట్టుగా పనిచేసి నంద్యాల జిల్లాను రోల్ మోడల్ గా ఉంచేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. విద్యాశాఖలో 700 కోట్ల రూపాయలు వినియోగించుకోకపోవడం వల్ల వెనక్కి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన 60 శాతం వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు నష్టం లేకుండా లాభం చేకూరే విధంగా పనులు చేస్తూ రైతులను ప్రోత్సహించాలన్నారు. నందికొట్కూరులో సీడ్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించి ప్రతిరోజు ఫిర్యాదులు వస్తున్నాయని... క్రయ విక్రయాలు జరిగినా రిజిస్ట్రేషన్ కావడం లేదని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేస్తున్నారు కానీ వాటికి శాశ్వత నీటి వనరులు కల్పించడం లేదన్నారు. ఉన్న వనరులను పటిష్టం చేయడంతో పాటు స్థానికంగా ఉన్న రిజర్వాయర్ల నుండి నీటి పైపులైన్లను ఏర్పాటు చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. నందికొట్కూరు, పాములపాడు, బనగానపల్లి, సంజామల తదితర మండలాలలో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని... హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధులను సక్రమంగా వినియోగించుకొని రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. పరికరాలు ఉన్నచోట డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, డాక్టరు ఉన్నచోట పరికరాలు లేకపోవడం తదితర లోపాలను సరి చేసుకొని సర్దుబాటు చేయాలని ఆమె వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్నిచోట్ల ఆసుపత్రులలోని బయో వేస్టేజ్ ని రోడ్ల పైన పారేయడం, కాలం చెల్లిన మందులను వినియోగించడం తదితర దృశ్యాలను తాను స్వయంగా గమనించానని సంబంధిత ఏజెన్సీలు నిర్ణీత సమయాలలో తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరు బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కాలం చెల్లిన పదార్థాలతో వడ్డిస్తున్నారని అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆమె జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. విద్యాశాఖకు మంజూరైన కేంద్ర నిధులు సకాలంలో వినియోగించుకోకపోవడం వల్ల తిరిగి వెనక్కి వెళ్తున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎక్కడా లేనివిధంగా నిధులు దుర్వినియోగం అవుతున్నాయని అనర్హులకు జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు చేయించడం సరికాదని డ్వామా పీడిని ఆదేశించారు. నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరికి వారు ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రకటించుకుంటున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. అనేక గ్రామాలలో స్మశానవాటికలు లేవని ఉపాధి హామీ పథకం కింద స్మశానవాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ నిమిత్తం కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల అమలును పటిష్టవంతంగా చేపట్టి నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 70 వేల హెక్టార్లలో రైతులు మోనోక్రాపింగ్ పంటలకే పరిమితమై 9 నెలల కాలం పంట పొలాలనునిరుపయోగంగా ఉంచుతున్నారని భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఎలాంటి పంటలు వేసుకోవాలన్న అంశాలపై రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని రైతులకు భూసార ఆరోగ్య కార్డులు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో 400 హెక్టార్ల ఆయిల్ ఫామ్ సాగుకు గాను 100 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగవుతున్నాయని, మిగిలిన 300 హెక్టార్లలో సాగుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ ఏడిని ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి అవకాశాలు ఉన్నాయని ప్రతి హెక్టార్ కు 71 వేల రూపాయల సబ్సిడీ వస్తుందన్నారు. ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు భద్రపరిచేందుకు రికార్డు రూములను ఆధునీకరించాలన్నారు. గోస్పాడు కేజీబీవీ పాఠశాలలో నీటి సౌకర్యం సరిగా లేదని ఎంపీపీ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి తీసుకురావాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో 37 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులకు నిచ్చెనలు లేవని జడ్పీ నిధులనుండి ఏర్పాటు చేయాలని కలెక్టర్ చైర్మన్ ను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి బయోమెట్రిక్ వేస్టేజ్ డీటెయిల్ రిపోర్ట్ ఇవ్వాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇ-ఔషధి లాగిన్ లో అవసరమైన మందులను కొరత లేకుండా ముందుగానే ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలన్నారు. జిల్లాలో పెన్షన్ పొందుతున్న 243 మంది ట్రాన్స్జెండర్స్ కాకుండా మిగిలి ఉన్న వాళ్ళని గుర్తించి జాబితా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వారి జీవన ప్రమాణాల పెంపుదలకు కృషిచేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద కొత్త స్కీముల ద్వారా ట్యాపులు మంజూరు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల స్థానంలో కొత్త ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

## అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న
# ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

**-వర్షాలకు దెబ్బతిన్న నష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తాం.**
**-జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డిలు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 10:
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లు, పశు సంపద, రోడ్లు, తదితర ఆస్తి నష్ట వివరాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్డు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, తదితర ఆస్తుల నష్టాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల 86 గ్రామాలలో పంటలు, ఇళ్లు, ఇతర ఆస్తులకు నష్టం జరిగిందని ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 9,958 హెక్టార్లలో 42 కోట్ల రూపాయలు విలువైన పంట నష్టం, 25 పూర్తిగా దెబ్బతిన్న కచ్చా గృహాలు, 230 పాక్షికంగా దెబ్బతిన్న గృహాలు దెబ్బతిన్నాయన్నారు. ఒక పాడి గేద, 45 గొర్రెలు మృత్యువాత పడటంతో పాటు కాటిల్ షెడ్ కూడ దెబ్బతిందన్నారు. అలాగే 206 కిలోమీటర్ల రహదారులు, 24 సీడి వర్క్స్, 142 విద్యుత్ స్తంభాలు , 33 స్కూళ్లలో కిచెన్ షెడ్లు దెబ్బతిన్నాయని మంత్రులు వివరించారు.
దెబ్బతిన్న పంట పొలాలను సరిగా లెక్క వేయలేదని మీడియాలో వచ్చిన నేపథ్యంలో వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా లెక్క కట్టాలని మంత్రులు ఆదేశించారు. చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలోని మల్లారెడ్డి కుంటకు గండ్లు పడి వరద నీరు వస్తుందని శాశ్వత ప్రాతిపదికన డిపిఆర్ నివేదికల సిద్ధం చేసి పంపాలనీ ఇరిగేషన్ అధికారులు ఆదేశించారు. ఎస్ఆర్బిసి కాలనీకి వెళ్లే దారిలో కుందూ నదిపై 2017 నుంచి బ్రిడ్జి పెండింగ్లో ఉందని సంబంధిత కాంట్రాక్టర్ ను పిలిపించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు మంత్రులు ఆదేశించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా ముందస్తు ఇండెంట్ పెట్టుకొని రైతులకు అవసరమయ్యే యూరియా డిఏపి ఎరువులను తెప్పించుకోవాలని మంత్రులు వ్యవసాయ అధికారులు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆగస్టు 31 నుండి కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలోని 22 మండలాలలోని 86 గ్రామాలలో పంట పొలాలు, ఇళ్లు, రోడ్లు దెబ్బతిన్నాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. ఇంకా దెబ్బతిన్న పంట పొలాలను లెక్కవేసేందుకు బుధవారం సాయంత్రం వరకు సమయం ఉందని పూర్తిస్థాయిలో లెక్క కట్టి నివేదికలు తయారు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి సోషల్ ఆడిట్ కూడా నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు 90% ఈ పంట నమోదు పూర్తయిందని 33 % పైగా పంటలు దెబ్బతింటే భీమా సదుపాయం కూడా వర్తిస్తుందన్నారు. 62 హెక్టార్లలో వాణిజ్య పంటలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. జిల్లాలో 27,205 మట్టి మిద్దెలు ఉన్నాయని వర్షాలకు 276 గృహాలు దెబ్బతిన్నాయని మంత్రులకు వివరించారు. మల్లా రెడ్డి కుంట, గువ్వలకుంట చెరువులకు గండ్లు పడి పంట పొలాలకు నీరు వచ్చిందని తెలిపారు.
శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దాపురం చెరువు పూర్తిగా నిండిందని ఏమాత్రం వర్షం వచ్చినా బండ్ దెబ్బతినే ప్రమాదం ఉందని ముందస్తు ప్రత్యామ్నాయ ప్రణాళికతో ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు నష్ట వివరాలను వివరించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ గోడ పత్రికను మంత్రులు, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే నంద్యాల పట్టణానికి చెందిన పి.పావని వరద బాధితుల సహాయార్థం ఐదువేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేశారు.

# హజ్ యాత్ర -2025 కు దరఖాస్తు గడువు పెంపు.


**-ఈ నెల 23వ తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తు పొడిగింపు.**
**-ఏపీ మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబరు 10:
హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2025 కు ఆన్లైన్ దరఖాస్తు నమోదు గడువు ను ను ఈనెల 23వ తేదీ వరకు పెంచినట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట ఆగస్టు 13వ తేదీ నుంచి ప్రారంభించి చివరి తేదీ సెప్టెంబర్ 9వ తేదీ వరకు నిర్ణయించిందని, ప్రస్తుతం గడువు పొడిగించినట్లు తెలిపారు. హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు .ప్రతి యాత్రికుడు తన మెషిన్ రీడబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్పోర్ట్ వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15-01-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని తెలిపారు. వయస్సు వయో పరిమితి లేదని,అయితే శిశువుల ప్రయాణం ఉచితం కాదని,పూర్తి విమాన ఛార్జీలో 10% వసూలు చేయబడుతుందని పేర్కొన్నారు.
2 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుకు వయోజన యాత్రికుడుగా ఛార్జీ విధించబడుతుందన్నారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియాద్వారా హజ్కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుందని తెలిపారు.మెహ్రమ్ లేకుండా కేటగిరీలో, 45 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలు 4 లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారంఅనుమతించబడతారని తెలిపారు. హజ్-2025కుఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్ మరియు ఫిట్నెస్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా, యాత్రికులు ఎంబార్కేషన్ పాయింట్కి ప్రాధాన్యతా క్రమంలో రెండు ప్రాధాన్యతలను ఇవ్వాలని మరియు యాత్రికుల బస వ్యవధి 40-45 రోజుల వరకు ఉండవచ్చునని తెలిపారు. హజ్ యాత్ర -2025లో ఒక యూనిట్ కు కనీసం ఒకరు,గరిష్టంగా ఐదుగురు పెద్దలు, ఇద్దరు శిశువులు ఉండవచ్చని తెలిపారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2024 నుండి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్ను ప్రారంభించిందని తెలిపారు.దరఖాస్తుల పరిశీలనను, యాత్రకు సంబంధించి ఇతర వివరాలను తెలియజేయడం,యాత్రకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన విషయాలు తెలియపరిచేందుకు సులభతరం చేయడం కోసం భారతీయ హజ్ చేపట్టిన చర్యలతో యాత్రికులకు ఎక్కువ సౌలభ్యం,సౌకర్యాన్ని అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.సమాచార సాంకేతికతను ఉపయోగించాలనే లక్ష్యంతో ఆన్లైన్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు హజ్ కమిటీ సైట్ **www.hajcommittee.gov.in / www.apstatehajcommittee.com**లో ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించడానికి మరియు **O/o A.P** రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా సహాయాన్ని, వ్యక్తిగతంగా లేదా టోల్ ఫ్రీ నెం.1800-4257873, 0866- 2471786 లేదా మెయిల్ ద్వారా:**aphajcommittee@gmail.com.**పొందవచ్చునని తెలిపారు.రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, పొడిగించిన నిర్ణీత గడువు ప్రకారం ఈనెల 23వ తేదీ లోపు సమయానికి హజ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్ఎమ్ డి ఫరూక్ కోరారు.

## ఇంద్రకీలాద్రి పై దసరా ఉత్సవాలకు ఘనంగాఏర్పాట్లు.!

**- దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 10:
మంగళవారం నాడు కనకదుర్గ ఆలయాన్ని సందర్శించిన మంత్రి కొండా పై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు.
నిర్మాణం పనుల పురోగతి అడిగి తెలుసుకున్నారు.
అమ్మ వారి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాట్లు విషయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన తీవ్రమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గతంలో జరిగిన ఇబ్బ%శీ%దులను దృష్టిలో ఉంచుకుని అవి పురావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కొండా పై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను త్వరిత్తగాతిన పూర్తి చేయాలనీ మంత్రి ఆనం ఆదేశించారు. దసరా ఉత్సవాల నిర్వాహణ కు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రెండు రోజుల్లో రూపొందించుకుని రావాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.
ఈ సారి అమ్మవారి ఉత్సవాలను గతం లోకన్నా మిన్నగా నిర్వహించడం ద్వారా భక్తుల మనోభావాలను గెలుచుకో వా లని మంత్రి ఆదేశించారు. భక్తులకు ఈ మాత్రం అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సూచించారు.
ఈసమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖా కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు, దేవస్థానం ఇంజనీరింగ్ విభాగమికి చెందిన చీఫ్ ఇంజనీర్లు, టెక్నికల్ అడ్వైజ ర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.